13వ పాఠం సెప్టెంబరు 18-24

# యేసు యొక్క వాగ్దానములపై ఆధారపడుట

**సబ్బాతు మధ్యాహ్నము** సెప్టెంబరు 18

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యములు : ప్రక 1:9-19; మత్త 24:4-8; 23-31; ప్రక 14:6-12; హెబ్రీ 11:13-16.**

**కంఠతవచనము : "ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించు వారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు. చెవికి వినబడలేదు. మనుష్య హృదయమునకు గోచరము కాలేదు" అని వ్రాయబడి యున్నది (1కొరింథీ 2:9).**

ఒక పెద్ద యుద్ధము మధ్యలో నీవున్నావని ఎపుడైనా భావించుచున్నావా? మంచి చెడుల మధ్య యుద్ధము జరుగుతుందని తెలుసా? ఏ మతానికి చెందిన వారు కాకపోయినను అనేకమంది ఈ ఆలోచనలోనే ఉంటున్నారు. సెవెంతు డె ఎడ్వంటిస్టు సభ్యులముగా ఈ యుద్ధము నిజమైనదే అని భావిస్తున్నాము. మంచికిని (యేసు) మరియు చెడు (సాతాను)కును మధ్య ఒక పెద్ద యుద్ధమే జరుగుచున్నదని బైబిలు బోధిస్తుంది.

యేసుకును సాతానుకును మధ్య ప్రపంచ వ్యాప్తమైన యుద్ధము జరుగుచున్నది. అన్ని యుద్ధాల కన్నా ఈ యుద్ధము చాలా పెద్దది. ఇది పరలోకములో ఆరంభమైన యుద్ధము (ప్రకట 12:7). విస్తారమైన పనులు కలిగియున్న మన జీవితాలకు ఈ యుద్ధము నుండి మనము ఏవిధముగా తప్పించుకోవాలో తెలియజేసే దేవుని ప్రణాళికను మనము కనుగొనలేకపోవచ్చును భయము వలన ఈ ప్రణాళిక వైపు చూడలేకపోవడం ఒక కారణమై యున్నది. మన జీవితాలలో ఎన్నో విషయాలు మనలను భయపెడుతూ ఉంటాయి. వాటిలో కొన్ని దేశాల మధ్య యుద్ధము, ప్రకృతిలో అకస్మాత్తుగా చోటు చేసుకొనే విపత్తులు మరియు పౌరులు వారి ప్రభుత్వాలకు వ్యతిరేకముగా పోరాడుట మొదలగునవి. అయితే అంతిమముగా మనము ఎక్కడికి వెళ్ళుచున్నాము? ప్రతి విషయము ఏవిధముగా ముగియనైనది వంటి విషయాలు మనకు తెలుసు కాబట్టి వీటి మధ్య నెమ్మదిగా ఉండుట ఎలా సాధ్యమో బైబిలు మనకు బోధిస్తుంది.

మంచికి చెడుకి మధ్య జరుగుచున్న యుద్ధము వ్యక్తిగతముగా కూడా జరగవచ్చును. మనము ఈ యుద్ధము మధ్యలో ఉన్నామని అనుదినము మనకు ఎదురయ్యే విశ్వాస పరీక్షలు తెలియజేస్తున్నాయి. ఈ పెద్ద యుద్ధము మధ్యలో మనము న్నను యేసునందు మనము ఏ విధముగా విశ్రాంతి పొందగలమో అనే విషయాన్ని ఈ వారము నేర్చుకొనబోవుచున్నాము.

**ఆదివారం** **సెప్టెంబరు 19**

## అంతము గురించి ఒక కల (ప్రకటన 1:9-19)

యోహాను చనిపోయే వరకు పత్మాసు ద్వీపములోనే పరవాసిగా నివసించుట కొరకు పంపబడినాడు. యేసు పన్నెండు మంది శిష్యులలో ఒకడైన యోహాను అప్పటికి జీవించే యున్నాడు. అతనికి ప్రియమైన అన్ని విషయాలకు దూరముగా ఉంటున్నాడిపుడు. ఏకాంతముగా ఉన్న ఈ ద్వీపములో తన శేష జీవితమంతా ఏవిధముగా నడపనైయున్నాడో అర్ధము కాక ఒకచోట కూర్చొనియున్నాడు. అక్కడ యదార్ధముగా యోహాను యేసుని గురించి ఆలోచిస్తున్నాడు. యేసు పరలోకానికి తిరిగి వెళ్ళిపోవడం యోహాను చూసాడు. ఆ సమయములో ఇద్దరు దూతలు ఏమి చెప్పారో విన్నాడు. "గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన ఈ యేసే ఏరీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (అపొ.కా. 1:11).

ఆ మాటలను ఆ ఇద్దరు దూతలు అనేక సంవత్సరాలకు పూర్వము చెప్పారు. అయితే యేసు ఇంకను తిరిగి రాలేదు. ఆ దినమున యోహానుతో నిలువబడిన యేసు శిష్యులందరు చనిపోయారు. వారిలో అనేకమంది చంపబడ్డారు. ముఖాముఖిగా యేసుని ఎన్నడూ చూడని యౌవన ప్రజలతో అప్పటి క్రైస్తవ సంఘముంది. ఆ సంఘముపై అప్పటి రోమా సామ్రాజ్యము ఘోరముగా దాడులు చేస్తుంది. ఇంకా ఘోరమైన విషయమేమిటంటే సంఘములోనే అబద్ధ బోధకులు బైబిలు సత్యాలపై దాడి చేస్తున్నారు. బోధిస్తున్నారు. ఇన్ని సమస్యలను ఎదుర్కొనిన యోహాను తన జీవితములో అలసిపోయి ఉన్నాడు. అకస్మాత్తుగా పత్మాసు ద్వీపములో ఉన్న యోహానుకు దేవునియొద్ద నుండి దర్శనము వచ్చింది.

యోహానుకు వచ్చిన దర్శనము ద్వారా ఏవిధముగా ఆయన ఓదార్పును పొందియుంటాడు? (ప్రక 1:9-19చదువుడి).

యేసు తన శిష్యులతో “నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తివరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను” (మత్తయి 28:20). పత్మాసు ద్వీపములో ఉన్న యోహానుకు ఈ మాటలు జ్ఞాపకమునకు వచ్చి ఆదరణ కలుగజేసి ఉంటాయి. అదేవిధముగా ప్రకటన గ్రంథములో పేర్కొనబడిన దర్శనాలు కూడా యోహానును ఓదార్చి యుంటాయి.

కడవరి కాలము వరకు క్రైస్తవ సంఘము యొక్క పరిస్థితి ఏ రీతిగా ఉండబోవుచున్నదో యేసు యొద్ద నుండి వచ్చిన దర్శనములలో యోహాను చూసాడు. అంతట యోహాను “అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇకను లేదు. మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లి కుమార్తె వలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్ద నుండి దిగి వచ్చుట చూచితిని” అని (ప్రకట 21:1,2) చెప్పెను. ప్రకటనలో కడవరి కాలమునకు సంబంధించిన దర్శనము గూర్చి వ్రాసాడు. భవిష్యత్తును గూర్చిన శుభవార్తను తెలుసుకొనుట ద్వారా ఎట్లు ఆదరణ పొందగలము?

**సోమవారం** **సెప్టెంబరు 20**

## శ్రమ కాలము (మత్తయి 24:4-8, 23-11)

మత్తయి 24లో భవిష్యత్తు నందు ఏమి సంభవించనైయున్నదో అనే అంశము మీద యేసు తనను వెంబడించిన వారికిని నేడు మనకును చెప్పుచున్నాడు. ఆయన ఆ కాలము నుండి మరలా ఆయన తిరిగి వచ్చే సమయము వరకూ ఉన్న భవిష్యత్తు చరిత్రను గురించి ఆయన మాట్లాడుచున్నాడు.

ఆయన రెండవ రాకడ ముందు ఏమి జరుగునో అనే విషయాన్ని తనను నమ్మిన వారికి ఆయన వివరిస్తున్నాడు. ఇదే విషయాన్ని సెవెంతు డే ఎడ్వెంటిస్టు సభ్యులు దానియేలు గ్రంథమందు భవష్యత్తులో సంభవించబోవు ఆపద కాలములను గూర్చి తెలుసుకున్నారు. అప్పుడు నీ జనులు రాజ్యముగా కూడిన కాలము మొదలుకొని ఈ కాలము వరకు ఎన్నటికి కలుగనంత ఆపద కలుగును” (దాని 12:1) ఈ సమయము కొరకు అనగా యేసు యొక్క రెండవ రాకడకు కొంచెము ముందుగా జరగబోయే సంఘటనలకు సిద్ధముగా ఉండాలని యేసు మనలను కోరుచున్నాడు.

**రెండవ రాకడ సమయములో ఏమి జరగనైయున్నది? యేసు రాకడకు కొంచెము ముందు కాలములో అబద్ద బోధకుల యొక్క మోసముల నుండి ఎట్లు తప్పించుకొనగలము? (మత్త 24:4-8; 23-34 చదువుడి).**

కాలము సమాప్తమైనపుడు, రెండవ రాకడ యదార్ధముగా సంభవించనైయుంది. మత్త 24లో యేసు తన రెండవ రాకడ గూర్చి ఎన్నో విషయాలు చెప్పాడు. అందుచేత రెండవ రాకడ చాలా ప్రాముఖ్యమైనది.

భూమిని నాశనము చేసిన ప్రపంచ వ్యాప్తముగా సంభవించిన చివరి పెద్ద సంఘటన ఏది? అవును జలప్రళయము. దానిని గూర్చి ఆలోచించండి. భూమి మీద అంతట కేవలం 8 మంది మాత్రమే ఆ సంఘటన కొరకు సిద్దపడిరి. యేసు తన రెండవ రాకడను జలప్రళయముతో పోల్చుచున్నాడు. (మత్త 24:37-39) యేసు ఎప్పుడు తిరిగి వస్తాడో అనే సమయము లేక దినము ఎవరికి తెలియదు (మత్త 24:36) అయితే యేసు ఆ రెండవసారి వచ్చే సమయానికి భూమి మీద కొన్ని సూచనలు కనిపించును. వాటి నెరవేర్పు కొరకు కనిపెట్టుకొని ఉండాలి. అప్పుడు మనకు యేసు రాకడ బహు సమీపముగా ఉందని అర్ధమవుతుంది. దానికి తగినట్లు సిద్దపడుదుము. కడవరి కాలములో చేయవలసిన ప్రాముఖ్యమైన పనిని దేవుడు మనకు అప్పగించాడు. ఆ పని ఏమిటి? (మత్త 24:9-14 చదువుడి).

ప్రపంచ వ్యాప్తముగా మంచి చెడుల మధ్య జరుగుచున్న యుద్దములో కేవలము మనము ప్రేక్షక పాత్ర వహించే వారము కాము. భూమి మీద ఉన్న జనులకు యేసును గూర్చిన శుభవార్తను పంచుకొనవలసియున్నాము. ఇది మనకు ఏమి అర్ధము నిస్తున్నది? మన విశ్వాసమును బట్టి ప్రజలు మన మీద దాడి చేస్తారు.

**చివరివరకు విశ్వాసములో బలముగా ఎట్లుండగలము? (మత్త 10:22).**

మంగళవారం సెప్టెంబరు 21

## దేవుడు ఇప్పడు మనలను చేయమని ఇచ్చిన పని (ప్రకటన 14:6-12)

ఈ భూమి మీద ఇప్పుడు ఒక సంఘముగా నిలువబడుటకు కారణమును ప్రక 14 మనకు వివరిస్తుంది. భూమి మీదున్న జనులకు దేవుడు తీర్పు తీర్చబోయే సమయమిదే. యేసు యొక్క రెండవ రాకడకు ప్రతి ఒక్కరు సిద్దపడునట్లు సహాయము చేయవలసియున్నాము.

**ప్రక 14:6-12 చదువుడి. భూమి మీదున్న ప్రజలందరికి ప్రపంచ వ్యాప్తముగా ప్రకటించవలసిన వర్తమానమేమిటి? ఈ వర్తమానాలు ఎందుకంత ముఖ్యమైనవి? ఇపుడే ఆ వర్తమానాలను ఎందుకు ప్రకటించవలసియున్నాము?**

ఎడ్వంటిస్టు సభ్యులముగా 'నేటి కాలమునకు అవసరమైన సత్యము'ను (2పేతు 1:12) నమ్ముచున్నాము. ఇది బైబిలు సత్యమైయుంది. నేటి కాలానికి అవసరమైయున్నది. ప్రక 14:6-12లో మన కాలమునకు అవసరమైన సత్యము ఇవ్వబడినట్లు మనకు చూపిస్తుంది. అవి మూడు దూతలిచ్చిన వర్తమానములైయున్నవి. ఈ లోక చరిత్రలో నేడు మనము చేయవలసిన పని ఏమిటంటే ఈ మూడు దూతల వర్తమానములను ప్రకటించవలసియున్నాము. అవి మనము చేయవలసిన పనిని చూపిస్తున్నాయి.

మొదటి దూత యొక్క వర్తమానము "నిత్య సువార్తతో" ఆరంభమవుతుంది. ఈ శుభవార్త శాశ్వత కాలం నిలిచియుండెడిది (ప్రక 14:6) ఈ శుభవార్త మీద ఆధారపడుట వలన రక్షింపబడతామనే ఏకైక నిరీక్షణ కలుగుతుంది. తరువాత దేవుడు సకల జనులకు తీర్పు తీర్చు గడియ వచ్చెనని ఈ మొదటి దూత వర్తమానము ద్వారా తెలుసుకొనగలుగుచున్నాము. భూమ్యాకాశములను సముద్ర జలధారలను కలుగజేసిన వానికే నమస్కారము చేయాలి అని కూడా ఈ మొదటి దూత వర్తమానము మనకు బయలు పర్చుతుంది (ప్రకటన 14:7). రెండవ దూత మహా బబులోను కూలిపోయెను అని ప్రకటించెను. (ప్రకటన 14:8) అబద్ధ మతమునకు సూచనగా మూడవ దూత "ఆ క్రూరమృగమునకు గాని దాని ప్రతిమకు గాని (అబద్ధ దేవతా విగ్రహమునకు గాని) నమస్కరించినచో వారందరిని దేవుడు శిక్షించును (ప్రక 14:9). కడవరి కాలములో ఉన్న దేవుని ప్రజలనుద్దేశించి "దేవుని ఆజ్ఞలను యేసును గూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు ఇందులో కనబడును" అని వివరిస్తుంది. (ప్రకట 14:20) యేసును గూర్చిన విశ్వాసము అంటే యేసునందు మనకున్న విశ్వాసమువంటిదే అని అర్ధము కాదు. యేసునందు విశ్వాసమంటే ఆయన మన రక్షకుడని నమ్ముట. అయితే యేసును గూర్చిన విశ్వాసము అంటే యేసు యొక్క పరిశుద్ధ విధేయత జీవితమును జీవించుట అని అర్ధము. ఆయన మన హృదయమును శుద్ధి చేసి మనకు తన విధేయతను అనుగ్రహిస్తాడు.

**ప్రక 14:11 చదువుడి. సముద్రపు క్రూరమృగమునకు మరియు దాని విగ్రహమునకు ఆరాధన చేసే ప్రజలను ఈ వాక్యము మనకు చూపును. ఆ మృగమును ఆరాధించే ప్రజలకు విశ్రాంతి ఉండదు. ఎందువలన?**

దినము లేక రాత్రిలో విశ్రాంతి లేకపోతే ఎంత కష్టముగా ఉంటుంది. దేవునియందు నమ్మకమున్న వారికి దేవుడిచ్చే విశ్రాంతి ఈ ప్రజలకు దొరకదు.

బుధవారం సెప్టెంబరు 22

## సమాధానముతో విశ్రమించు (హెబ్రీ 11:13-16)

అనేక వందల సంవత్సరాల నుండి యేసు రెండవ రాకడ కొరకు క్రైస్తవులు వేచియున్నారు. ఆయన రాకడే మన గొప్ప నిరీక్షణ. మనకు మాత్రమే కాదు. ఈ భూమి మీద జీవిస్తున్న దేవుని ప్రజలు ఆ రాకడ కొరకు ఎదురుచూస్తున్నారు.

**హెబ్రీ 11:13-16 ఈ వాక్యాలలో ఏ ప్రాముఖ్యమైన వాగ్దానమున్నది. అది ఏ రీతిగా గత కాలములో జీవించిన వారికి మనకు కూడా వర్తిస్తుంది?**

"వీరందరు ఆ వాగ్దానముల ఫలము అనుభవింపకపోయినను, దూరము నుండి చూచి వందనము చేసి విశ్వాసము కలవారై మృతి నొందిరి. (హెబ్రీ 4:13) అని హెబ్రీలో చెప్పడం చూసాము కదా. అనేక విధాలుగా చూచినపుడు మరణము విషయమై అందరూ నమ్ముచున్నట్లు మనము నమ్మినచో ఈ వాక్యములలో ఎట్టి అర్థము మనకు కనిపించదు. ప్రజాదరణ పొందిన బోధనలు ప్రకారము మనుష్యులు మరణించినపుడు వారు పరలోకమునకు వెళ్ళిపోతారనుకుంటున్నారు. పరలోకానికి వెళ్ళి చిరకాలము నిత్య జీవాన్ని యేసుతో అనుభవిస్తున్నారని నమ్ముతున్నారు. ఇదే విషయాన్ని బాప్టిస్టు పాష్టరుగారైన బిల్లీ గ్రహమ్ గారు చనిపోయినపుడు ప్రజలు చెప్పారు. ఆయన పరలోకములో యేసుతో ఉన్నట్లు పదే పదే చెప్పుట జరిగియున్నది.

"ఈ విధముగా నమ్మే మనుష్యులు వారి నమ్మకానికి విరుద్దముగా వేరొకటి కూడా చెపుతున్నారు. ఎవరైనా మరణించినపుడు ఆమె లేక అతడు సమాధానముతో విశ్రమించును గాక" అని చెప్పుదురు. ఇక్కడేమి సంభవిస్తుంది? మరణించి మనుష్యులు వారి సమాధులలో సమాధానముతో విశ్రమించుచున్నారా? లేక వారు సజీవులుగా పరలోకములో ఉన్నారా? జవాబు కొరకు బైబిలును అడుగుదాము.

**యోహా 11:11లో మరణమును గురించి యేసు ఏమి మాట్లాడాడు?**

మరణించిన ప్రజలు పరలోకములోనికి సజీవులుగా వెళ్ళరని యేసు చూపించాడు. వారు విశ్రమిస్తారు. విశ్వాసులకు మరణము ఒక చిన్న సమస్య దాని గురించి అసలు

కలత చెందకూడదు. ఎందువలన? మరణము శాశ్వతముగా కొనసాగెడిది కాదు. యేసు అంటున్నాడు "ఒకడు నా మాట గైకొనిన యెడల వాడెన్నడును మరణము పొందడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహా 8:51) ఒకడు నా మాట గైకొనిన యెడల వాడు ఎన్నడును మరణము రుచి చూడడు. (యోహా 8:52) క్రైస్తవులకు మరణము నిద్రతో సమానము. మరణమనునది చిన్న క్షణము నిశ్శబ్దముగాను మరియు చీకటైయుంటుంది. యేసు నీ జీవమైయున్నాడా? దీనికి జవాబు అవునైన యెడల అప్పుడు "ఆయన తిరిగి వచ్చినపుడు ఆయన మహిమను పంచుకొనబోవుచున్నావు" (కొలస్సి 3:4) - ఎలెన్ జి వైట్, యుగయుగాల అభీష్టము, పుట 787.

యేసు మరణమును నిద్రకు పోల్చియున్నాడు (యోహా 11:11,14) విశ్వాసులకు, అవిశ్వాసులకు వారు మృతులలో నుండి లేచిన తరువాత వారివారి ఫలములను పొందుదురు (యోహా 5:28,29) అందుచేత మరణము ఎప్పుడు వచ్చినను దానికొరకు మనము సిద్దముగా ఉండాలి.

## గురువారం సెప్టెంబరు 23

## ఆనందముతో నింపబడియుండుడి (ఫిలిప్పీ 4:4-6)

అనేక మంది ప్రజలు వారి దగ్గరున్న చురుకుగా పనిచేసే స్మార్టు ఫోనులలో గూగుల్ మేప్సను ఉపయోగిస్తున్నారు. ఇటువంటి సౌకర్యము లేకుండా మనమెలా బ్రతికామనే సందేహము కొన్నిసార్లు కలుగుతుంది. గూగుల్ పటములు మీ ఫోనులలో లభ్యమవుచున్నవి. వాటి సహాయముతో ఎక్కడికైనా ఎప్పుడైనా విదేశములలో సహితము మీ మార్గము చూపిస్తూ గమ్యమును ఈ గూగుల్ మేప్స సహాయముతో చేరగలుగుచున్నాము. ఇక్కడ గూగుల్ మేప్‌ను పద చిత్రముగా సమాధానము మరియు దేవునియందు విశ్రాంతికి సూచనగా వాడుచున్నాము. దేవుని యందు నమ్మకమున్నపుడు భవిష్యత్తులోనికి ఆయనే మనలను క్షేమముగా నడిపిస్తాడు.

కొన్నిసార్లు గూగుల్ మేప్‌తో తప్పుడు చిరునామా పెడతాము లేక అది సూచించే సమాచారమును అనుసరించకుండా వెళ్ళాలని తీర్మానించుకుంటాము. మనకు దగ్గర దారి తెలుసు అనుకుంటాము. అటువంటి పరిస్థితిలో మనము వెళ్ళాలనుకునే ప్రదేశమునకు బదులు వేరే చోటుకు వెళ్ళిపోతాము. అది మనకు విశ్రాంతిని కనుగొనే స్థలము కాకపోవచ్చును.

**ఫిలిప్పీ 4:4–6 చదువుడి. మనకు విశ్రాంతి లభించాలంటే మనమేమి చేయాలని పౌలు చెప్పుచున్నాడు. విశ్రాంతితోపాటు ఎంతో పని కలిగియున్న మనకు సమాధానము ఏవిధముగా లభిస్తుంది?**

ఈ వాక్యాలలో మీ శ్రమలన్నింటిలో ఎల్లప్పుడు ఆనందముగా ఉండుడి అని పౌలు చెప్పుట లేదు. ప్రభువునందు ఎల్లపుడు ఆనందముతో నిండియుండుడి అని పౌలు చెప్పుచున్నాడు (ఫిలిప్పీ 4:4–6) మీ జీవితములో ఏమైనా సమస్యలున్నవా? అయితే మన కొరకు ప్రభువు సిలువ మీద మరణించాడనే విషయముతో పాటు ఆయన ప్రేమను గురించి ఆలోచించమని పౌలు చెప్పాడు. అప్పుడు యేసునందు ఆనందమును కనుగొనగలము. ఆయన మనకు సమాధానమును అనుగ్రహించును.

"దేని విషయమైనను చింతించకుడి" అని పౌలు చెప్పుచున్నాడు. (ఫిలిప్పి 4:6) ఈ సలహాను పాటించడం కష్టమైన విషయమే. పౌలునకు కూడా ఎన్నో సమస్యలు ఎదురవుతూ ఉండేవి. అయితే మనము సేవిస్తున్న దేవుడు సమస్తమును ఆయన స్వాధీనము క్రింద ఉంచుకొని మనలను ఆయన రాజ్యములోనికి రక్షించును.

దేవుడు ఎల్లప్పుడు మనకు సమీపముగా ఉన్నాడని బైబిలు చెపుతుంది. చివరికి మనము మరణించినపుడు కూడా ఆయన మన చెంత ఉంటాడు. మరణములో మనము ఒక్కసారి కన్నులు మూసినపుడు, మరలా యేసు మేఘారూడుడై రావడాన్ని చూస్తాము. తిరిగి ప్రభువును చూచుటకే మన కన్నులు తెరుస్తాము (2కొరింథి 11 చదువుడి).

**ఫిలిప్పీ 4:4–6 మరొకసారి చదవండి. ఎట్టి కష్ట సమయాలలో మనమిప్పుడు ఉన్నప్పటికి ఈ వాక్యాలు మనకు ఎటువంటి నిరీక్షణ కలుగజేస్తున్నాయి?**

**శుక్రవారం** **సెప్టెంబరు 24**

## అదనపు అధ్యయనము

"మన ప్రార్థనలకు దేవుడు వెంటనే జవాబివ్వాలని కోరుకుంటాము. మన ప్రార్థనకు జవాబు త్వరితముగా రాకపోయినను మనము ఆశించిన రీతిలో ఆ జవాబు లేకపోయినను నిరాశ చెందుతూ ఉంటాము. మనకు కావలసిన రీతిలోను, సమయమందు మన ప్రార్థనలకు జవాబునిచ్చుటకు దేవుడు చాలా జ్ఞానవంతుడు మంచివాడునైయున్నాడు. మనమడిగే ప్రతీది ఇవ్వడము కన్నా, అడిగిన దానికన్నా మంచిగానే మన యెడల దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చును. దేవుని జ్ఞానమును మరియు ఆయన ప్రేమయందు

మన నమ్మకము పెట్టుకోవాలి. దేవుడు మన యొద్ద నుండి ఏమి కోరుచున్నాడో దానిని చేయుటకు ప్రయత్నించాలి. అప్పుడు మన కోరికలకు బదులు ఆయన ప్రణాళికలను ముందుంచగలము" –ఎలెన్ జి వైట్, సువార్త పనివారు, పుట 219.

'బహు కొద్ది కాలములో యేసు తన బిడ్డలను రక్షించుట కొరకు వస్తాడు. సమాధులు తెరువబడును. మృతులు లేచి సమాధులలో నుండి నడిచి బయటకు వస్తారు. అప్పుడు ఆనందముతో 'ఓ మరణమా నీ విజయమెక్కడ? ఓ మరణమా నీ ముల్లెక్కడ?" అని బిగ్గరగా ప్రశ్నించబోవుచున్నారు. యేసునందు మృతులైన ప్రియులు నూతన దేహములతో నూతన జీవముతో తిరిగి వస్తారు. తరువాత వారు ముసలివారుగా ఎదగరు. ఎన్నటికి మరణించరు" ఎలెన్ జి వైట్, గృహ నిర్వాహకత్వమును గూర్చిన సలహాలు, పుట 350.

## చర్చనీయాంశములు

1. ప్రపంచ వ్యాప్తముగా దేవునికి సాతానుకును మధ్య జరుగుచున్న యుద్ధమును గూర్చి ఆలోచించండి. ఈ యుద్ధము భూమి మీద నేడు ఏవిధముగా జరుగుచున్నది? దానిని అర్థము చేసుకొనుట వలన ఏవిధముగా మన హృదయాలు ఆదరణ పొందగలవు?

2. ఈ వాక్యములు చెప్పిన దానికన్నా మనము ఎక్కువ చేసినప్పుడు కొన్ని సమస్యలకు గురి అవుదుము. భవిష్యత్తులో ఏమి సంభవింపబోవుతుందో అనే విషయాన్ని లోకానికి చెప్పినపుడు క్రైస్తవులు ఏవిధంగా హింసింపబడుదురు?

3. మీ తరగతిలో ప్రక 14:9–11 చదువుడి. ఈ వాక్యాల ప్రకారము సముద్రములోనుండి వచ్చిన క్రూరమృగమునకు గాని లేక దాని ప్రతిమకు గాని నమస్కరించిన యెడల వారికి దేవుడు విశ్రాంతిని అనుగ్రహించడు. దాని అర్థము ఏమిటి?

4. యేసు యొక్క రెండవ రాకడ త్వరితముగా సంభవించుటకు చేయవలసినదేమిటి? యేసు త్వరగా వచ్చుచున్నాడని లోకానికి చెప్పుట ఎందుకు అంత ప్రాముఖ్యమైన విషయము?

❖❖❖

# Notes :

# Notes :